తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
27 జనవరి 2026
పేజీలు : 8
Follow :

# భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం

○ జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
○ బాబు రాజేంద్రప్రసాద్, బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మించబడ్డ భారత రాజ్యాంగం..
○ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** సోమవారం రోజు భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ లతో పాటు పలువురు నేతలు, పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం గా అవతరించి నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆరోజు ఎంతోమంది స్వాతంత్ర సమర యోధుల త్యాగాల ఫలితంగా నేడు రోజు స్వాతంత్రం సిద్ధించింది, 1950 జనవరి 26న బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నియమించిన రచన కమిటీ ద్వారా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, భారతదేశ నేడు అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్యం గల దేశముగా గణతంత్ర దేశంగా ఫరుడవిల్లుతున్నదంటే నాడు ఆ నాయకులు చేసిన ఆలోచన విధానం, చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆ మహా నేతలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కర్ర సత్త ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య, ఎండి చాంద్, బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎస్సై బుర్ర ఎల్లయ్య ఎంపిక

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి):**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహి స్తున్న బుర్ర ఎల్లయ్య గౌడ్ ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయ్యారు.బుర్ర ఎల్లయ్య గౌడ్ 41 సంవత్సరముల నుండి పోలీస్ శాఖలో చేసిన సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించారు. అతను1985లో కానిస్టేబుల్ గా విధులలో చేరి 1991 లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది, 2001లో ఏఎస్ఐగా, 2013 ఎస్సైగా ప్రమోషన్ పొంది సేవా పథకము,ఉత్తమ సేవ పథకం, మహోన్నత సేవ పథకముతో పాటు ఇండియన్ పోలీస్ మెడల్ పొందారు.ఎల్లయ్య గౌడ్ మెరిటేరి యస్ ప్రశంసా పత్రాలు, 150, క్యాచ్ రివార్డ్స్ 40జిఎస్సిలు పొందారు. నక్స లైట్స్, తీవ్రవాదుల ఏరివేతలో ఎంతో చాక చక్యంగా పనిచేసి అధికారుల మన్నలను పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలను అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్లయ్య గౌడ్ మాట్లాడుతూ 41 సంవత్స రములుగా తాను పోలీస్ శాఖకు చేసిన సేవకు ఇండియన్ పోలీస్ మెడల్ రావడం తన అదృష్టం ఉన్నారు. అతనికి ఇండియన్ పోలీస్ మెడల్ రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ గీతే మహేష్. బి, వేములవాడ ఏఎస్పి, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఆయనను అభినందించారు.



## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ (జనంసాక్షి):** పేదవారి ఆత్మ గౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని శాత్రజ్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో

మిగతా 12లో



## ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకే సిగ్నల్ వ్యవస్థ

○ రానున్న రోజుల్లో మరిన్ని సిగ్నల్ లను పెంచేందుకు కృషి
○ పెద్దపల్లి ,సుల్తానాబాద్ లో ట్రాఫిక్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) :** నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య లను తొలగించేందుకే సిగ్నల్ వ్యవస్థను ఏర్పర్చినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు చౌరస్తా తో పాటు సుల్తానాబాద్ పూసాల రోడ్డు చౌరస్తా లలో నూతనం గా 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మా ట్లాడుతూ నిత్యం వాహనాలు పెరుగుతు న్నాయని తద్వారా ట్రాఫిక్ అధికంగా పెరుగు తుందని ట్రాఫిక్ వ్యవస్థతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రమాదాలను నివారించేందుకు

మిగతా 12లో

## మాల సంఘం ఆధ్వర్యంలో ఘనతంత్ర వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మగ్రి ఐలయ్య జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఈరోజు మాల సంఘం ఆఫీస్ గోదావరిఖని నందు జాతీయ జెండా రామగుండం నియోజకవర్గం ఇన్చార్జ్ అయిన మాలనీ మధు చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగము 1950 జనవరి 26న అప్పటి భారత ప్రభుత్వము అమలు లోకి తీసుకొని వచ్చిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాల సంఘం అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, సమన్వయకర్త నంది నరేష్, వీరితోపాటు పిట్టల వెంకటి, దాసరి రామస్వామి, నూకల మొండి, నంది నాగేశ్వరరావు, పెద్దపెల్లి జిల్లా జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, ఎరుకల లింగమూర్తి, గడ్డం నారాయణ, కోలా కనకయ్య, టీం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అందుగుల రాజేశం, అందుగుల లింగయ్య, జక్కుల నారాయణ, సంఘాల పద్మారావు , రామరాజు, తమ్మాటి ఆనంద్, అధిక సంఖ్యలో మాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన మానాల సర్పంచ్



**రుద్రంగి జనవరి 26 (జనం సాక్షి)**రుద్రంగి మండలం మానాల గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు గోలి మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను మనలా గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్ పంపిణీ చేశారు. అలాగే దిగవత్ తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ దేగావాత్ సరిత తిరుపతి లు విద్యార్థులకు బ్యాగులను పంపించేశారు. అలాగే హనుమాన్ తండా లో చదివే విద్యార్థులకు వార్డు సభ్యులు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానాల సర్పంచ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ... గోలి మోహన్ ఫౌండేషన్ ద్వారా మానాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గోలి మోహన్ ఫౌండేషన్ వారికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానాల ఉపసర్పంచ్ దాసరి అశోక్, వాడు సభ్యులు లక్కాకుల రమేష్ తో పాటు గోలి ఫౌండేషన్ సభ్యులు గోలి దేవయ్య, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, గోలి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బీఎల్వోలకు

## నగదు, ప్రశంసాపత్రం అందించిన బోధన్ సబ్ కలెక్టర్



**బోధన్, జనవరి 26 ( జనంసాక్షి ) :** బోధన్ డివిజన్ పరిధిలోని ఉత్తమ బూత్ లెవెల్ అధికా రులకు సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో నగదు తో పాటు ప్రశంస పత్రాలను అందించారు. ఈ మేరకు బోధన్ పట్టణం ఆచన్ పల్లి బిఎల్ఓ రేణుకకు 2వేల రూపాయల నగదు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ, బోధన్ డివిజన్ పరిధిలోని బిఎల్ఓలతోపాటు వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందించడం జరిగిందన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల తహసీల్దార్ విఠల్, సుశీల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇండోర్ క్రీడా సామగ్రి విద్యార్థులకు అందించిన సర్పంచి దుర్గవ్వ

**ముస్తాబాద్ జనవరి 26( జనం సాక్షి)**ముస్తాబాద్ ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు .సర్పంచ్ బైతి దుర్గవ్వ గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండోర్ క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బైతి దుర్గమ్మ (బైతి నవీన్) గారి ఆధ్వర్యంలో, వార్డు సభ్యుల సహకారంతో, గ్రామపంచాయితీ నిధులతో విజయవంతంగా చేపట్టారు. విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిండ్ల కానుకవ్వ శ్రీనివాస్తో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, రూప, కొమ్మెట రాజు, కొమ్మెట రాజలింగయ్య, అంతడుపుల మంజుల దేవయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య స్వామి పాల్గొన్నారు.అలాగే పాఠశాల చైర్మన్ పల్లె పూజిత గారు, ప్రధానోపాధ్యాయులు వినీల , గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, ఆశా వర్కర్లు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

## కోర్టులో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**77 వ గన తంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం గోదావరిఖని లో ని అదనపు జిల్లా (ఏ డి జే) న్యాయస్థానం,మున్షిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ లో ఘనం గా నిర్వహించారు.ఈ మేరకు ఆయా కోర్టులలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి .శ్రీనివాసరావు,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు.భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు ,విధులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధి లో పాలుపంచు కోవాలన్నారు.అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన బార్ అసోసియేషన్ లోగో ను న్యాయ మూర్తుల తో పాటు,ఖని ఏసీపీ మడత రమేష్ ,ఆవిష్కరిం చారు.ఇటీవల మృతి చెందిన ఖని న్యాయవాది గోసిక ప్రకాష్ స్మారక క్రీడా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన పలువురికి అతిథులు బహుమతులను ప్రదానం చేశారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ అధ్యక్షత నా జరిగిన ఈ కార్యక్రమ లో. బార్ అసోసియేషన్ నాయకులు ముచ్చకుర్తి కుమార్,ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య క్రీడా కార్య దర్శి ఎరుకల ప్రదీప్ కుమార్ ,కోశాధికారి ఎండి.ఉమర్ ,పెర్క మనోహర్,డి.గోపాల్ రెడ్డి ,పంగ శంకర్ ,రాగం శ్రీధర్ ,పులిపాక రాజ్ కుమార్,శోభ,సబా తబస్సుం,గాదె శ్రీలత సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ ,వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేన రెడ్డి సీనియర్ జూనియర్ న్యాయవాదులు జాగీరు రాజయ్య,మేడ చక్రపాణి,పెట్టేం శ్రీనివాస్ ,సీతాకారి చంద్ర శేఖర్,గుర్రాల రాజేందర్ అసంపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ.1లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సింగరేణి ఆర్జీ.1 జిఎం డి.లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ రోజు ఆర్జి-1 జియం ఆఫీసు మరియు జవహార్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ కుమార్, జీయం క్వాలిటీ ఆర్జి. రీజయన్ శ్రీ సుజాయి మంజుందర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి, యస్.అండ్ పి.సి మరియు ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ సింగరేణి ఉన్నత పాఠశాల, వివిధ ప్రయివేట్ పాఠశాలల విధ్యార్థిని విద్యార్థుల మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జియం గారు మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇక్కడికి విచ్చేసిన సింగరేణీయులు, సింగరేణీయుల కుటుంబ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, మీడియా మిత్రులకు, పురప్రముఖులకు మరియు పురజనులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. . సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం 72 ఎం టీ ఉండగా, ఇప్పటి వరకు 49.38 ఎం టీ లక్ష్యానికిగాను 41.84 ఎంటీ బొగ్గు ఉత్పత్తి సాధించి 85% లక్ష్యాన్ని చేరుకుంది. ఆర్.జి-1 49.40 ఎల్ టి 5, ? 2 31.82 ఒ ?? 28.46 ఒ బొగ్గు ఉత్పత్తి సాధించి 89% ఉత్పత్తి లక్ష్యాన్ని నమోదు చేసుకున్నాము. ఈ ఆర్థిక సంవత్సరంలో సాధ్యమైనంత వరకు మనకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు తమవంతు భాద్యతగా కృషి చేద్దాం. ఈ సందర్భంగా మారుతున్న బొగ్గు అవసరాలు, డిమాండ్ నేపథ్యంలో ఉత్పాదకత పెంచి ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మన వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు పంపణీపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఆర్.జి-1 ఏరియాలో జి.డి.కె 1అండ్ 3, జి.డి.కె. 2 అండ్ 2ఎ, జి.డి.కె.11 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ బావులు మరియు జి.డి.కె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న విషయం మీకు తెలిసిందే. జి.డి.కె.11 ఇంక్లైన్ లో 02 కంటిన్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేయబడుతుంది. జి.డి.కె 1 వద్ద ఏర్పాటు చేసిన కంటిన్యూయస్ ఆంబియట్ ఏయిర్ క్వాలిటి మానిటరింగ్ స్టేషన్ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతున్నది. రోజుకు కోటి డెబ్బై లక్షల (17 ఎం ఎల్ డి) సామర్థ్యంతో ఆక్వా టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఆద్వర్యంలో నిర్మించబడుతున్న ఎస్ టి పి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని వలన మురుగు నీరు శుద్ధి చేయబడి జనగామ, సుందిళ్ల చెరువుల నుండి గోదావరిలోకి వదలబడుతుంది. రామగుండం ఏరియా ఉద్యోగులకు మంచి నీటి సరఫరా కొరకు రూ.35 కోట్ల వ్యయంతో రియాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం కొరకు గత సంవత్సరంలో డైరెక్టర్ (ఓసి అండ్ పా) జి.డి.కె. 1 అండ్ 3 ఇంక్లెన్ వద్ద పనులు ప్రారంభించడం జరిగింది. దీని పనులు దాదాపు ముగింపు దశలో ఉన్నాయి. త్వరలో దీనిని మంచి నీటి సరఫరా కొరకు ఉపయోగించడం జరుగుతుంది. మేడిపల్లి ఓసిపి నందు రూ.3,000 కోట్ల వ్యయంతో 500 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు కొరకు గత సంవత్సరంలో గౌరవ డిప్యూటి సి.యం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిచే పరిశీలించబడ్డ ఈ పనులు వ్యాప్ కోస్ సంస్థకి డి పి ఆర్ కొరకు అప్పగించడం జరిగింది. ఆర్.జి-1 ఏరియాలో స్వంత ఇంటి నిర్మాణం (హెచ్ బి ఎల్ ఐ ఆర్ఎస్) కొరకు రూ. 10 లక్షల రుణం తీసుకున్న 715 మంది ఉద్యోగులందరికి దాదాపు రూ.3,34,48,910 ( మూడు కోట్ల ముప్పై నాలుగు లక్షల నలబై ఎనిమిది వేల తొమ్మిది వందల పది రూపాయలు) వడ్డీని కంపనీ చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ స్కీం ద్వారా 6322 మెడికల్ కార్డులు ఇవ్వడం జరిగింది. సింగరేణి ఉద్యోగుల తల్లితండ్రులకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం జరుగుతుంది. ఐఐటి అండ్ ఐఐఎంలలో ఉన్నత విద్య చదివే ఉద్యోగుల పిల్లలకు ట్యూషన్ ఫీజు చెల్లించబడుతుంది. ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థులకి స్కాలర్షిప్స్ కింద అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్తదానం యొక్క ఉపయోగాలు మరియు ప్రాధాన్యత గురించి పూర్తిగా వివరించడం జరిగినది. సంస్థతో పాటుగా సంస్థ విస్తరించి ఉన్న చుట్టు ప్రక్కల ప్రాంతాల అభివృద్ధిని కూడా సంస్థ పరిగణలోకి తీసుకుంటుంది. దీనిలో భాగంగా సింగరేణి సేవా సమితి ద్వారా (సామాజిక భాధ్యత స్వయం ఉపాధి కల్పనలో భాగముగా) ఇప్పటి వరకు ఆర్. జి-1 నందు 7 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 2025-26 సంవత్సరానికి గాను 19 సెంటర్లలో 600 మంది యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగింది. ఉత్తమ ఉద్యోగులుబానోత్ బాస్కర్ రావు, ఫిట్టర్, జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్ , పి. చంద్రయ్య, లైన్ మెన్, జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్ , యండి అబ్దుల్ రహీం, ఎలెక్ట్రిషియన్, జీడికే 2అండ్ 2ఏ ఇంక్లైన్,బత్తుల సంపత్ కుమార్, కొల్ కట్టర్, 2అండ్ 2ఏ ఇంక్లైన్, తోడేటి సుధాకర్, ఫిట్టర్, (టీ అండ్ ఎస్, (గ్రేడ్. ఏ) జిడికే 11 ఇంక్లైన్,తాటి మల్లేశం, సపోర్ట్ మెన్, జిడికే 11 ఇంక్లైన్, కాటం రాజి రెడ్డి, జనరల్ అసిస్టెంట్, జీడీకే 5 ఓసి, కుక్కల రాజేష్, జనరల్ అసిస్టెంట్ ( హెచ్ ఈ యం యం ), జీడీకే 5 ఓసి, వీరిని జియం చేతుల మీదుగా బహుమతులు, సన్మానం నిర్వహించబడును. బెస్ట్ ఆఫీసర్ గా డి. శ్రావణ్ కుమార్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పర్సనల్ డిపార్ట్ మెంట్ ఆర్.జి-1 ఉత్తమ అధికారిగాబెస్ట్ సింగరేణియన్ సి.రాఘవ రెడ్డి, ఫిట్టర్, (ఓసిపి) జిడీకే 5 ఓసి ఎంపికైై కొత్తగూడెంకు పంపబడినారు. ఉత్తమ ఉద్యోగులు, ఈ కార్యక్రమములో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సి.ఎం.ఓ.ఐ అధ్యకుడు బి. మల్లేష్, ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్, ఏరియా ఏరియా ఇంజనీరు రామమోహనరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, నాగేశ్వర్ రావు, ఎసియంవో డాక్టర్ అంబిక, ఆంజనేయులు, చిలుక శ్రీనివాస్, డి. రమేష్, సాయి సీనియర్ హనుమంత రావు, సేవా సెక్రటరి బీనా సింగ్, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరిష మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌జిత్రీ , ఏ.పి.ఏ.ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రామగిరి జనం సాక్షి:**0277వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగానికి 77 సంవత్సరాలు గడిచాయని, అందరము బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి నిర్వహించిన కవాతు ప్రదర్శనలో భాగంగా ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని వందేమాతరం గీతాన్ని ఆలపించి నేటికీ 150 సంవత్సరాలు అయిందని, దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1950, జనవరి 26 న అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు.భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసుకొని జీవించాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి భద్రత తో వారి వారి స్థాయిలో బాధ్యతతో కూడిన విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తేనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు.ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, సంస్థ సామాజిక బాధ్యత క్రింద కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కోల్ ఇండియా స్థాయిలో వివిధ విభాగాల్లో గెలుపొందిన వారిని సన్మానించారు. సెక్యూరిటీ సిబ్బందికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు బీరువా వితరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భద్రపు శంకర్ సుమారు పదివేల రూపాయల విలువ గల బీరువాను తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసి పాఠశాలకు సోమవారం అందజేశారు. ఈ బీరువా పాఠశాల అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ సుందర్, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, మాజీ ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్, నాయకులు కొండి శంకర్, కొండి అనిల్, కొయ్యడ కుమార్, కుందారపు శ్రవణ్, జంగిలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా సయ్యద్ హయ్యూమ్



**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)** రిపబ్లిక్ డే ని పురస్కరించుకొని ఉత్తమ అధికారులుగా ప్రకటించడం ఆనవాయితీగా మారడంతో మునిసిపల్ కమిషనర్ గా బిచ్కుంద మున్సిపాలిటీలో పనిచేస్తున్న కమిషనర్ సయ్యద్ హయ్యుమ్ ఉత్తమ కమిషనర్ గా జిల్లా కలెక్టర్ ప్రకటించారు. కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీని దశ, దిశ, ఒక రూపు మార్చిన ఘనత కమిషనర్ కి ఉండి ప్రజలకి అందుబాటులో ఉంటూ, సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా ఇటు ప్రజల మన్ననలు, అధికారుల ప్రశంసలు కూడా పొందడం జరిగింది. ఉత్తమ కమిషనర్ గా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న సందర్భంగా బిచ్కుంద ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో, అధికారులు, నాయకుల తోడ్పాటుతో పనిచేయడం జరిగిందని, అధికారులు నా పనితనాన్ని చూసి ఉత్తమ కమిషనర్ గా ప్రకటించడంతో అధికారులకి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీను ప్రభుత్వ, ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# వంట కార్మికుల సమస్యలపై సానుకూల స్పందన

**ముస్తాబాద్ జనవరి 26 (జనం సాక్షి)**రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మధ్యాహ్న భోజన వంట కార్మికులు హైదరాబాదుకు వెళ్లడం జరిగింది. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ కి ఫోన్ చేసి, రేపు జెండా సందర్భంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు హైదరాబాదుకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బడ్జెట్ మొత్తాన్ని మార్చి వరకు పూర్తిగా విడుదల చేసినట్లు, ఎలాంటి పెండింగ్ బిల్లులు లేవని స్పష్టంగా తెలియజేశారు. అలాగే అక్షయపాత్ర సంస్థకు సంబంధించిన అంశంపై కూడా ఇకపై ఇవ్వవద్దనే ఆలోచనలో ఉన్నట్లు, ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలియజేస్తామనిపేర్కొన్నారు.అదేవిధంగా 9వ, 10వ తరగతులకు సంబంధించిన కోడిగుడ్ల బిల్లులు సహా అన్ని బిల్లులను పూర్తిగా విడుదల చేసినట్లు అధికారుల ద్వారా సమాచారం అందింది.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాయ్ అమ్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంతోష్, రాష్ట్ర అధికారి గంగాధర్‌తో పాటు కరీంనగర్, సిరిసిల్ల, గద్వాల్, మందమర్రి తదితర జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర కమిటీ చేసిన ఈ ప్రయత్నానికి ప్రభుత్వ స్థాయిలో సానుకూల స్పందన రావడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సింగరేణి డ్రైవర్స్.. ఈపీ ఆపరేటర్స్ ఆధ్వర్యంలో



**గోదావరిఖని, జనంసాక్షి** :కొత్తగూడెంలో సింగరేణి డ్రైవర్స్ ఈపీ ఆపరేటర్స్ అండ్ ఆల్ ట్రేడ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యం లో హెడ్ ఆఫీస్ లో సోమ వారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఐరేని ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ కట్కూరు శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఐరన్ ఉదయ్ కుమార్ కోశాధికారి, కుచన అశోక్, సాయి మణిదీప్. బి.జోసఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి** :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝా భారత జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ముందుగా డా. బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి , మహాత్మా గాంధీ చిత్రపటానికి, గాంధీ విగ్రహానికి పూల మాలలు సమర్పించి, అటు పిమ్మట మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎన్. సీ. సీ క్యాడెట్స్ పెరేడ్ నిర్వహించి జాతీయ జెండాకు సెల్యూట్ చెయ్యగా వారి నుండి ప్రిన్సిపల్ గౌరవ వందనం స్వీకరించారు. అటుపిమ్మట అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ని, విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశం అనేక రంగాలలో ఇందుకు పోతుందని, ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థ సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకొని, రక్షణ రంగంలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందని, కాబట్టి భారతదేశం యువశక్తి నిండి ఉందని అన్నారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. గుణశ్రీ, అభిత, మహేశ్వరి, వైశాలి, చైత్ర, రోహిత్, రాహుల్, మొదలగు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యం :ఎమ్మెల్యే తోట



**బిచ్కుంద మద్నూర్ (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో గల మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మచ్కూరీవార్ పార్వతి హుల్లాజీ ల జ్ఞాపకార్థం కోసం వారి పేరు మీద వారి కుమారుడు మచ్కూరీవార్ సంతోష్ మేస్త్రీ సోమవారం నాడు ఏర్పాటు చేసిన వెయిటింగ్ హాల్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. అనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రూ.30 లక్షలతో మొదటి అంతస్తులో మీటింగ్ హాల్ మరియు చైర్మన్ చాంబర్ నిర్మాణ పనులకు అదేవిధంగా మార్కెట్ యార్డు పరిధిలో రూ.21 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని, నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కా



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జూబ్లీహిల్స్ కమలానగర్ సొసైటీలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల శ్రీధర్ బాబు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఎస్సీ వర్గాల సోదరులకు 20 గుంటల భూమి కేటాయింపు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో గల బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సబండ ఎస్సీ వర్గాలకు 20 గుంటల భూమి మంజూరు ఇవ్వడం జరిగిందని అంబేద్కర్ కమిటీ సభ్యుడు బొగుడమీద సాయిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కు కృతజ్ఞతగా సోమవారం నాడు మున్సిపాలిటీ కేంద్రంలో పాలభిషేకం చేయడం జరిగింది. ఇట్టి పాలాభిషేకం కార్యక్రమంలో పార్టీ బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, బుక్కవార్ రాజు, గోపాల్, గైని హనుమండ్లు, బోగడమీద శంకర్, రామచందర్, లాల్ సర్ రాజు, డ్రైవర్ వీరేశం, గంగా రం, గైని మహేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా క్యాంప్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మరియు ప్రజలకు గణతంత్ర దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి భావాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీసూచించారు.

## కీర్తిశేషులు ఉపాసి మారుతి రావు (దోతీ) జ్ఞాపకార్థంగా అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



**పిట్లం జనవరి 26(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన ఉపాసి మారుతి రావు (ధోతి) వారి జ్ఞాపకార్థంగా చిన్నపిల్లలకు విద్యాభ్యాసానికి, చిన్నారులకు సౌకర్యంగా కూర్చొని పాఠాలు నేర్చుకునేందుకు తోడ్పడే విధంగా కుర్చీలను అంగన్వాడి కేంద్రానికి అందించారు. కీర్తిశేషులు ఉపాసి మారుతి రావు (దోతి)ఆత్మకు శాంతి చేకూరాలని ఆంకాక్షిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్లు విరాళాధాత కు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మారుతి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు నగేష్ గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జన ఆదరణ పొందిన పత్రిక "జనం సాక్షి". క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, జనవరి 26 (జనంసాక్షి):**జనంసాక్షి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో సోమవారం జనం సాక్షి ఆర్మూర్ డివిజన్ జర్నలిస్ట్ చరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా పత్రికా రంగంలో కొనసాగుతూ, దమ్మున్న వార్తలతో,జన ఆదరణ పొందిన పత్రిక జనం సాక్షి అని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్,కాంగ్రెస్ నాయకులు పండిత్ ప్రేమ్,సడక్ ప్రమోద్,ఎస్ కే బబ్లు,అల్జాపూర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**నిజామాబాద్ బ్యూరో: జనంసాక్షి జనవరి 26:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలబడటానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని కొనియాడారు. మనందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది మన భారత రాజ్యాంగమేనని వేముల కొనియాడారు. వంద సంవత్సరాల తర్వాత కూడా దేశ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించి, ఎంతోమంది మేధావులతో చర్చించి అంబేద్కర్ ముందుచూపుతో మనకు అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించారు. నాడు ఒక రాష్ట్రం నుండి మరొక ప్రాంతం విడిపోవాలంటే ఆ రాష్ట్ర అసెంబ్లీ సమ్మతి తప్పనిసరి అని వాదించినప్పటికీ, అంబేద్కర్ తన దూరదృష్టితో చిన్న రాష్ట్రాల ఏర్పాటు కోసం రాజ్యాంగంలో 'ఆర్టికల్-3 ని పొందుపరిచారని గుర్తుచేశారు. ఆనాడు ఆంధ్రా పాలకులు తెలంగాణ ఇవ్వడానికి ఒప్పుకోకపోయినా, అసెంబ్లీ తీర్మానంతో సంబంధం లేకుండా పార్లమెంట్ నిర్ణయంతో తెలంగాణ రావడానికి కారణం ఆ ఆర్టికల్-3 మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ దేశం మన అందరిదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని రాజ్యాంగం చెబుతోందని గుర్తు చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా రాజ్యాంగ స్ఫూర్తితో దేశం ముందుకు వెళ్తోందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో కొన్ని అపశృతులు దొర్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్న పరిణామాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రజలకు, ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కును కల్పించిందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను గురించి అడిగితే పోలీసులను, సిట్ (రామి)లను, కమిషన్లను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లాంటి నాయకులను విచారణల పేరుతో వేధించడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులకు రూ. 4,000 పెన్షన్,నవ వధువులకు తులం బంగారం,యువతకు 2 లక్షల ఉద్యోగాలు, రూ. 4,000 నిరుద్యోగ భృతి,రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 15,000 రైతుబంధు, వడ్లకు రూ. 500 బోనస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారుగణతంత్ర దినోత్సవ స్ఫూర్తితోనైనా ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని, రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే పోరాడి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని, ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కోజన్ కొత్తూర్ జిపి సిబ్బందికి ఇన్సూరెన్స్ సర్పంచ్ చల్ల రక్షిత -పురుషోత్తం



**ఇబ్రహీంపట్నం, జనవరి 26,(జనం సాక్షి )** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కోజన్ కొత్తూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చల్ల రక్షిత -పురుషోత్తం గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తన సొంత ఖర్చులతో జిపి పారిశుద్ధ కార్మికులకు, కారోబర్ కు పోస్ట్ ఆఫీస్ ద్వారా రూ 10 లక్షల ప్రమాద బీమాను కల్పించి, బాండ్లను అందించారు. అనంతరం మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికుల నిరంతర శ్రమ వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని ,వారి శ్రమకు ప్రతిఫలంగా తన వంతుగా బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావు పల్లిలో గ్రామసభ

**జనవరి 26,(జనం సాక్షి )** ముస్తాబాద్ మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామంలో గ్రామ సభను సోమవారం గ్రామసభ నిర్వహించారు . సర్పంచ్ సురభి దశరథరావు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం గ్రామపంచాయతీలకు వచ్చిన ఫండ్స్ ద్వారా గ్రామంలో మురికి నీటి కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను ముందుగా చేపట్టి ప్రతి వీధిలో చెత్తాచెదారం లేకుండా నల్ల ద్వారా ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి మడకంటి వినోద్, వార్డు సభ్యులు, పంచర్ కార్యదర్శిరాజు,ఆశవర్కర్లుఅంగన్వాడి,టీచర్లు,గ్రామస్తులుపాల్గొన్నారు




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సదా శివనగర్ జనవరి 26 (జనం సాక్షి)**తెలంగాణ ఆదర్శ పాఠశాల లలో సదాశివ నగర్ యందు 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది .విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పిఎం శ్రీ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల ప్రదర్శనలు ఈ సందర్భంగా చూపించడం జరిగింది. ఆ విద్యార్థిని గణతంత్ర దినోత్సవ సందర్భంగా అభినందించడం జరిగింది .చివరగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు కే రాజారెడ్డి సర్పంచ్ శిరీష రవి వడ్ల రాజేందర్ పత్రికా మిత్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ ప్రశాంత్



**గంభీరావుపేట జనవరి 26 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఉత్తమ సేవలు అందించినటువంటి ఆర్ఐ ప్రశాంత్ సోమవారం రోజు ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ ప్రశాంతును తాసిల్దార్ మారుతి రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ బిమండల ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరారు తాసిల్దార్ సిబ్బంది గ్రామ ప్రజలుశుభాకాంక్షలు తెలిపారు

# కామారెడ్డిలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)**భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలో వేడుకలు అంబరాన్నంటాయి.కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయం మరియు సోమవారం కాంగ్రెస్ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, తాజా మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జిలు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలే మనకు శ్రీరామరక్ష దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయి. సమానత్వం, సౌభ్రాతృత్వం అనే పునాదులపై నిర్మితమైన మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. ముఖ్యంగా యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువల కోసం కట్టుబడి ఉంటుంది.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మనం ముందుకు సాగాలన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మాట్లాడుతూ సేవా దృక్పథంతో ప్రజల్లోకి వెళ్దాం పార్టీ బలోపేతం మరియు ప్రజా సేవల గురించి ప్రస్తావించారు.గణతంత్ర దినోత్సవం మన ఆత్మగౌరవ ప్రతీక. కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోంది.వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించాలి.ప్రజాస్వామ్య పండుగను ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉంది. క్రమశిక్షణతో కూడిన రాజకీయాలతో నియోజకవర్గ అభివృద్ధికి మనమంతా పునరంకితం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ మరియు మండల స్థాయి కార్యకర్తలు, వార్డు ఇంచార్జిలు.పాల్గొన్నారు.

## పారక్విట్ గడ్డి పాయిజనింగు మందు పైన అవగాహన సదస్సు



**కథలాపూర్, జనవరి 26(జనం సాక్షి)** జగిత్యాల జిల్లా చర్లపల్లి గ్రామం లో గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని అందులో భాగంగా డ్రా: మర్రి మహేశ్ రెడ్డి గ్రామ సర్పంచ్ మేడిపల్లి వనిత బి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం మరియు పారక్విట్ గడ్డి మందు పాయిజనింగ్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనికి గాను గ్రామ ప్రజలు అందరూ ఐకమత్యం గా పారక్విట్ గడ్డి మందుకు నిషేధించుటకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దుమాల సుమన్ మరియు వార్డు సభ్యులు . ఇమ్మడి విజయ్ . బాలుసాని విజయ . బాలుసాని స్వరూప . కోల రాజిరెడ్డి . బొమ్మెన రాజేందర్ . మాజీ సర్పంచ్ దుమాల తిరుపతి మరియు కార్యదర్శి మౌనిక. ఏ ఈ వో వరుణ్ తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## రాయికల్ ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా గుర్రాల వేణు



రాయికల్ మండలం టి యు డబ్ల్యూ జే(ఐజేయు) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రాల వేణు, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్, కోశాధికారిగా మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు వాసవి రవి, సహాయ కార్యదర్శిగా గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి, అను భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నా రు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ–ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి నరేందర్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)**రాజీవ్ నగర్ డబుల్ బెడ్రూమ్ లలో అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 20,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఇటీవల రాజీవ్ నగర్ డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న సావిత్రి, షేక్ ఫారూఖ్, ఇటీవలే ఇద్దరూ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించి, సావిత్రి కుటుంబానికి,15000, షేక్ ఫారుక్ కుటుంబానికి,5000 ఆర్థిక సహాయం అందజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు,సలీం, జూలూరి సుధాకర్, పిడుగు సాయిబాబా,కాంగ్రెస్ అభ్యర్థి,మదినం బుషమ్మ దుర్గయ్య,నర్సుల మహేష్,బల్ల శ్రీనివాస్, పండు శ్రీకాంత్, మున్ను, శశి, విజయ్, యూత్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొడప్గల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్ద కొడప్గల్ జనవరి 26 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, ఎంఎ డీవో కార్యాలయం, మహాత్మా గాంధీ చౌరస్తాలో, అంబేద్కర్ విగ్రహం వద్ద, ఆటో స్టాండ్, ప్రెస్ క్లబ్ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఐకెపి కార్యాలయం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలో, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద అధికారులు, అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కాటేపల్లి ఉన్నత పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు నిర్వహించారు. ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్, అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు ఉన్నారు.



# జైతాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు

## వస్తు సామాగ్రి, బ్యాండ్ మేళంను అందించిన సర్పంచ్



**ఎడపల్లి, జనవరి 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో జైతాపూర్ గ్రామ సేవా సంస్థ పదివేల రూపాయలు విలువ చేసే వాస్తు సామాగ్రి, బ్యాండ్ మేళంను అందించారు. మొదట సర్పంచ్ గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజు గౌడ్ తో పాటు ఉపసర్పంచ్ భార్గవ్ పాలకవర్గం సభ్యులు జాతీయ జెండాకు వందనం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు ఐక్యతగా ఉండి జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు సుమారు పదివేల రూపాయల వస్తు సామాగ్రి, బ్యాండ్ మేళా వితరణ చేశారు., జెండా వందనం పాఠశాలల్లో నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమత, గ్రామపంచాయతీ పాలకవర్గం, జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా గుర్రాల వేణు



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం టి యు డబ్ల్యూ జే(ఐజేయు) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రాల వేణు, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్, కోశాధికారిగా మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు వాసవి రవి, సహాయ కార్యదర్శిగా గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్, తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ–ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, పాత్రికేయులు సింగిడి శంకర్,ఎనుగంటి రవి,పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్,సింగని శ్యాంసుందర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం నాగేపల్లి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హను మాన్ నగర్ టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన వన్డే క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన టెంపుల్ యూత్ జట్టు వారికి వచ్చినటువంటి ప్రైజ్ మనీ ని హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థుల చదువుకు అండగా నిలవడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు.ఈ చిన్న సాయం వారిలో ఉత్సాహాన్ని నింపుతుందని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, హనుమాన్ నగర్ టెంపుల్ యూత్ సభ్యులు నేరెళ్ల ప్రదీప్ కుమార్,మాచిడి జీవన్ ప్రసాద్,నల్ల హరీష్,పోలు అన్వేష్,ఎల్లె ప్రశాంత్,గొల్లపల్లి శ్రావణ్, పోలు సంతోష్,బొల్లంపల్లి రాజు,మల్యాల నరేష్,రహీం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)**టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు.కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్,సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్, గడ్డం మీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, ఉన్నారు.

# బహుమతులు అందజేత



**మల్లాపూర్ జనవరి26( జనంసాక్షి)**సాతారం గ్రామంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుక లో భాగంగా టెన్త్ క్లాస్ పిల్లలు ఎగ్జామ్ బాగా రాయాలని ప్యాడ్లు పెన్నులు ఎగ్జామ్స్ సంబంధించిన సామాగ్రిని అందజేసిన సర్పంచ్ కిషన్ గౌడ్ మరియు విలేజ్ లెవెల్ టోర్నమెంట్ నిర్వహించి ట్రోఫీల్ని మరియు మెడల్స్ ని అందజేసిన సర్పంచ్ కిషన్ గౌడ్ ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్ రెడ్డి మరియు వార్డు సభ్యులు, ఉడుగు ల శేఖర్, జంగా ముత్యం, ఎర్ర సులోచన రాజం, అచ్చ దేవక్క చిన్నరాజా,వీడీసీ చైర్మన్ కట్కం బుచ్చిరెడ్డి, సభ్యులు విద్యా కమిటీ చైర్మన్లు గ్రామస్తులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర మండల అధ్యక్షులు ఒల్లెపు చందు



**ముస్తాబాద్ జనవరి 26( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలలో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు గారి ఆదేశాల మేరకు నూతన మండల కమిటీని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు లక్ష్మణ్ గారి అధ్యక్షతన నూతన ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా ఒల్లెపు చందు నియమించడం జరిగింది కార్యక్రమంలో ఓల్లెపు చందు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని కులం సమస్యలు ఏమి ఉన్నాగాని వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సన్మానం చేయడం జరిగింది వచ్చే ఎన్నికల్లో ఎంపిటిసి జెడ్పిటిసి ఎలక్షన్లో ఇదే విధంగా పోటీ చేసి గెలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల నాంపల్లి, జిల్లా ఉపాధ్యక్షులు గండికోట రాజు, యాపకాయల సంతోష్ జిల్లా కార్యదర్శి శివరాత్రి అయిలయ్య, నియోజకవర్గ ఇన్చార్జి కొడదల కొమురయ్య వడ్డెర సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు



## వేములపల్లి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు కండువా కప్పి ఆహ్వానించిన సుదర్శన్ రెడ్డి

**బోధన్, జనవరి 26 ( జనంసాక్షి )** : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి శ్రీరామ్మూర్తి లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం ఆయనతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు గాంధీ శీను, రానంపల్లి శీను, ఆర్లా రెడ్డి, సీతారామయ్య, వాసు తదితరులతో పలువురు చేరారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చైర్మన్ గా గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రజలకు అందిస్తున్న సేవలను బోధన్ పట్టణ పరిధిలోని ప్రజలకు ఇంటింటికి చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అప్పుడే రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబివృద్ధికి, అకర్షితులై పార్టీలో చేరినట్లు వేములపల్లి శ్రీరామ్మూర్తి లక్ష్మీ తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని వేములపల్లి రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, కాంగ్రెస్ నాయకులు చింటు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపిసిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:**ఎన్టీపిసి రామగుండం.. తెలంగాణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం గొప్ప ఉత్సాహంతో దేశభక్తి స్ఫూర్తితో జరుపుకున్నారు.ఈ వేడుకలు హెచ్ఐపి (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత జాతీయ జెండాను ఆవిష్కరించడంతో ప్రారంభమయ్యాయి. అనంతరం సిఐఎస్ఎఫ్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆకట్టుకునే పరేడ్ను ముఖ్య అతిథి సమీక్షించారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, హెచ్ఎపి (ఆర్ టి) సి.కె. సమంత, ఎన్టీపిసి రామగుండం ఉద్యోగుల అంకితభావం, నిబద్ధత పట్ల గర్వం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో, ఉద్యోగులు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా వారికి బియుహెచ్ మెరిటోరియస్ అవార్డులతో సత్కరిం చారు, దీనిని అక్కడ ఉన్న వారందరూ హృదయపూర్వకంగా అభినందించారు.

## గంభీరావుపేటలో77వ గణతంత్ర దినోత్సవ వేడుకలోనూతన సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్

**గంభీరావుపేట జనవరి 26 (జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని నూతన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు అనంతరం మహనీయులను స్మరించుకుంటూ గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు, మహిళా మండలి సభ్యులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనం సాక్షి రాయికల్ :**మండలంలోని అల్లిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేస్తూ జండా వందనం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురు లింగం మఠం వినయ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, కారాబర్ రాజేందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, గ్రామ ప్రజలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డు గ్రహీతలకు మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు



**మంథని, (జనంసాక్షి) :** ప్రతిష్టాత్మక పద్మ అవార్డులకు ఎంపికైన వారికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభినందనలు తెలియజేశారు. పద్మభూషణ్ అవార్డు పొందిన ఉదయ్ కోటక్ కి, వాణిజ్యం, పరిశ్రమలకు చేసిన విశిష్ట సేవలకు గాను పద్మశ్రీ అవార్డు అందుకున్న అశోక్ కాడే, సత్యనారాయణ నువాల్ కి అభినందనలు తెలియజేశారు. మరణానంతరం పద్మశ్రీతో సత్కరించబడిన టి.టి. జగన్నాథన్ కి నివాళులు ఘటించారు. ప్రఖ్యాత క్యాన్సర్ నిపుణుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయ పద్మభూషణ్ పురస్కారం పొందడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. . గూడూరు వెంకట్ రావు, పాల్కొండ వైద్యరంగంలో వారి ఆదర్శప్రాయమైన సేవలకు, మామిడి రామారెడ్డి సామాజిక సేవ సహకార సంఘాలలో తన జీవితకాల కృషికి, దీపికా రెడ్డి భారతీయ శాస్త్రీయ కళలకు ఆమె చేసిన విశేషమైన కృషికి గుర్తింపు లభించిందన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు మహిళా డిగ్రీ కళాశాలలో



**సదా శివనగర్ జనవరి 26( జనం సాక్షి)**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు రిపబ్లిక్ డే సెలెబ్రేషన్స్ ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తరువాత భారత రాజ్యాంగ పితామహుడైన డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి, జాతిపిత మహాత్మ గాంధీ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తదనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. వివిధ రకాల పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సింగరేణి కాపాడుకుందాం



**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్ తో కలిసి రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి వారు మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారంటీలు అమలు చేయక ప్రజలను మోసం చేయడం జరుగుతుంది దానిలోభాగంగానే తెలంగాణలో కీలకమైనటువంటి బొగ్గు పరిశ్రమలో ఓవర్ బర్డెన్ బొగ్గు డీజిల్ తదితర కాంట్రాక్టులకు సంబంధించి పరిపాలకులో అవకతవకలకు పాల్పడుతూ వారికి అనుకూలంగా ఉన్నటువంటి వారికి టెండర్ల పేరా కట్టబెట్టి మోసం చేస్తున్నారు అంతేకాకుండా కార్మికుల ప్రధాన సమస్యలు అయినటువంటి మెడికల్ బోర్డు సొంత ఇంటి పథకం తదితర సమస్యలను పక్కనపెట్టి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారుకార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని పారిశ్రామిక ప్రజలందరూ ఉద్యోగులు కార్మికులు సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు టీబీజీకేఎస్ ఆర్జి.వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోవర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య ఇందూరు సత్యనారాయణ మొదుంపల్లి రాజేశం మూల విజయ రెడ్డి గోపు ఐలయ్య యాదవ్ మారుతి చిలకలపల్లి శ్రీనివాస్ జనగామ మల్లేష్ వాసర్ల జోసెఫ్ రోడ్డ సంపత్ కొయ్యడ మల్లేష్ సాయి చరణ్ అప్సర్ పాష పల్లె సురేందర్ పర్లపెల్లి అభిషేక్ వెంకట్ రెడ్డి దేవేందర్ భాస్కర్ నరేష్ గడ్డి శ్రీనివాస్ తిరుపతి కిషన్ కృష్ణవేణి సరోజన కరాటే రాములు క్రాంతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..

## లద్నాపూర్‌లో రక్తదాన శిబిరం

### పన్నాల సతీష్ జ్ఞాపకార్థంగా ఘనంగా నిర్వహించిన టీం విఐపి లద్నాపూర్ కార్యక్రమం



**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్నేహితుడు పన్నాల సతీష్ జ్ఞాపకార్థంగా టీం విఐపి లద్నాపూర్ ఆధ్వర్యంలో కియా హాస్పిటల్ ? రాజేంద్రప్రసాద్ రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందం సహకారంతో సోమవారం రోజున లద్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి గ్రామ యువతతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విశేష స్పందన లభించింది. సుమారు 100 మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదాతలకు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం సురక్షితంగా రక్తసేకరణ చేపట్టారు. పన్నాల సతీష్ సేవాభావాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టీం విఐపి లద్నాపూర్ సభ్యులు తెలిపారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ?3 జనరల్ మేనేజర్ మధుసూదన్, గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు, ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ అధికారి సతీష్, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, శిబిర నిర్వహణకు సహకరించిన కియా హాస్పిటల్ ? రాజేంద్రప్రసాద్ రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని టీం విఐపి లద్నాపూర్ సభ్యులు వెల్లడించారు.

## ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రుద్రంగి జనవరి 26 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గండి నారాయణ పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చేలుకల తిరుపతి,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై మోతీరాం జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ర్యాలీ రాగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుష్పలత, ఎం ఆర్ సి కార్యాలయంలో ఎంఈఓ రామకృష్ణ, గ్రామపంచాయతీ కార్యాల యంలో కార్యదర్శి రాందాస్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ ఆకుల గంగారం, రుద్రంగి ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్, హనుమాన్ గాంధీజీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, అంబేద్కర్ విగ్రహం వద్ద నాలుగవ వార్డు సభ్యులు చెప్పాలా శిరీష గణేష్, ఇందిరా చౌక్ వద్ద గంధం ఆకాంక్ష మనోజ్,కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్,బిజెపి కార్యాలయంలో అధ్యక్షుడు కర్ణ వత్తుల వేణు, కేరళ పాఠశాలలో ప్రధాన ోపాధ్యాయులు లతికా,నారాయణ స్కూల్లో కరస్పాండెంట్ అంబటి శ్రీనివాస్ ,కృష్ణవేణి స్కూల్లో ప్రధానోపాధ్యాయులు హరినాథ్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆవరణలో పతాకన్ని ఆవిష్కరించిన ప్రెసిడెంట్ కిరణ్



**రుద్రంగి జనవరి 26 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎలిగేటి సూర్యకిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎలిగేటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్,కోశాధికారి పోగుల మోహన్, సలహాదారుడు తుమ్మనపల్లి శ్రీనివాస్,సభ్యులు నంద్యాడపు అంజయ్య ,బింగిశెట్టి వెంకటేష్, కుర్మచలం సత్యనారా యణ,సుడిగేపు పరుశు రాం లతో పాటు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా గుర్రాల వేణుగోపాల్



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ పట్టణంలోని టియుడబ్ల్యూ-ఐజేయు నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షులుగా గుర్రాల వేణుగోపాల్,ఉపాధ్యక్షులుగా వాసరి రవి,ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్,సహాయ కార్యదర్శిగా గంగాధర్ సురేష్,కోశాధికారిగా మచ్చ శేఖర్,కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్,తీగుల్ల గోపి,ఎద్దండి జితేందర్, ఓరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే-ఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి ,పాత్రికేయులు సింగిడి శంకర్,ఎనుగంటి రవి,పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్,సింగని శ్యాంసుందర్, ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### బిజాతీయ జెండాను ఆవిష్కరించిన తాసిల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట జనవరి 26 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మారుతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు మహనీయులను స్మరించారు అనంతరం మిఠాయిలు పంచింపిని చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు ఎంపీడీవో రాజేందర్ మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, ఏపీవో అరుణ, పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్లు వివిధ పార్టీల మండల అధ్యక్షులు, రాజకీయ నాయకులు ప్రజలు మండల సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత



**ముత్తారం జనవరి 26(జనంసాక్షి)** :ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు ఉత్తూరు సాయినాథ్ జ్ఞాపకార్థం సోమవారం పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు, వారిలో పోటీతత్వం పెంచేందుకు దాతలు ముందుకు వచ్చి ఆటల పోటీలో గెలిపొందిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువేరిజ్యోతి తోపాటు పూర్వ విద్యార్థులు,ఉపసర్పంచ్ వార్డుసభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఉత్తీర్ణులైన ఇద్దరు విద్యార్థులకు పారితోషకం

**వీణవంక జనవరి 26 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామ హైస్కూల్ లో పదవ తరగతి 2024-2025 గత విద్యాసంవత్సరంలోచదివిన విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన జోగు శ్రీనిత్య కి 15000 వేలు,ద్వితీయ ర్యాంకు సాధించిన దరిపెల్లి శ్రీశాంత్ కి 7500, రూపాయలుఇట్టి విద్యార్థులకు మామిడాలపల్లి గ్రామానికి చెందిన చింతల కిరణ్ రెడ్డి -విష్ణుప్రియ లు ఉద్యోగరీత్యా సింగపూర్ లో స్థిరపడ్డారు. ఇదే గ్రామానికి చెందిన పదో తరగతి ఉత్తీర్ణ మొదటి,ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పై చదువుల నిమిత్తం పారితోషికంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి, ఉపసర్పంచ్ గుడిపాటి రాజిరెడ్డి, మండల విద్యాధికారి శోభారాణి, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముత్తారం జనవరి 26(జనం సాక్షి )**ముత్తారంమండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తహశీల్దార్ కార్యాలయంలో మధుసూదన్ రెడ్డి, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడివో సురేష్,రక్షక బాట నిలయంలో ఎన్ రవికుమార్, సింగిల్విండో కార్యాలయంలో సిఓ దాసరి ప్రసాద్,ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ అమరేందర్ రావు, కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, పశు వైద్యశాల లో వెటర్నరీ డాక్టర్ కళ్యాణి,ఐకెపి కార్యాలయంలో స్వరూప రాణి, జూనియర్ కళాశాలలో జి ఎల్ ఎన్ రావు,తోపాటు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు.అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్లు, ఆయా పార్టీల నాయకులు సోమవారం రోజున జాతీయ జెండాను ఆవిష్కరించారు.పోతారం,ముత్తారం, అడవిశ్రీరాంపూర్,ఖమ్మంపల్లి,లక్కారం జడ్ పి ఎచ్ ఎస్,ప్రాథమికొన్నత,ప్రాథమిక పాఠశా లలో గణతంత్ర వేడుక సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు అధికారులు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి బహుమతులను అందజేశారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారి పాఠశాలలకు వచ్చిన సర్పంచ్లను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి శాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# పెరిక కులస్తుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బోధన్, జనవరి 26 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా పెరిక కులస్తుల క్యాలెండర్ ను బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెరిక కుల అధ్యక్షులు రాజన్న, ప్రధాన కార్యదర్శి అల్లే రమేష్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కౌలయ్య,, చందు,అశోక్, ఆప్కార్ సాయిలు, సుదర్శన్, మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభం



**చొప్పదండి, జనవరి 26( జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలోని 5, 6, 8 ,9 ,11 ,12, 13 ,14 వార్డులలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి పనులు ప్రారంబి ంచారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేసిన సెంటర్ లైటింగ్ ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు చొప్పదండికి చెందిన మాజీ మూడో కౌన్సిలర్ మహేషుని సంధ్య- మల్లేషములు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జెండా అవతనానికి సమయపాలన పాటించని అధికారులు



**శంకరపట్నం జనవరి 26 (జనంసాక్షి);**శంకరపట్నం మండలం ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక ారులు ఎగరవేసిన జెండాను సమయపాలన పాటించకుండా సాయంత్రం 5:00లోపే జెండాను అవతనం చేశారు. అవగాహన లేని అధికారులు జెండాను ఏ సమయం వరకు ఉంచాలో ఎప్పుడు అవతనం చేయాలో వారి కింది స్థాయి సిబ్బందికి తెలుపకపోవడంతో జెండాపై దర్శనమిచ్చాయి. దీనిపై ఎమ్మార్వోను కే.సురేఖ వివరణ కోరగా నిబందనల ప్రకారమే జాతీయ జెండాను ఎగరవేసినట్లు సమయపాలన సైతం పాటించినట్లు వివరణ ఇచ్చారు. మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా అవతనానికి సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందా అని అడిగిన వివరణకు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ సమాధానం ఇస్తూ కొత్తగ వచ్చిన జీవో ప్రకారం జెండాను ఏ సమయంలోనైనా అవతనం చేయొచ్చునని ఆయన వివరణ ఇచ్చారు.

# పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలకు..పోలీస్ అధికారులు..సిబ్బందికి

## 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## నిరంతరం క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం,స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు.ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు.మన రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని,వారి ప్రాణత్యాగాల వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు.అలాంటి మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని అన్నారు.పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి సీపీ స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు,ఏఓ శ్రీనివాస్,సీఐలు, ఆర్ఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,వివిధ వింగ్స్ సిబ్బంది,సీపీఓ సిబ్బంది,సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిని ప్రారంభించిన చందన పూర్ సర్పంచ్




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందన పూర్ గ్రామంలో పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదిని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ సోమవారం రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. పాఠశాలలో చాలా చక్కని సౌకర్యాలు ఉన్నాయని అన్ని రకాల ఆటవస్తువులు, నూతన బెంచ్ ,కుర్చీలు ఉల్లాసమైన ఆట వస్తువులు ఉన్నాయని గ్రామంలో అందరి విద్యార్థులను ప్రభుత్వస్కూలుకు పంపించాలని సర్పంచి ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సునీల్ ఉపాధ్యాయులు మాణిక్యమ్మ, మైథిలి ,మమత, ఇన్స్ట్రక్టర్ ఆశ్రిత, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనం సాక్షి)**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు.అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



**నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి జనవరి 26 :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. విస్డమ్ హైస్కూల్ విద్యార్థులు తల్లీ భారతి వందనం గేయంపై, వసుధ హైస్కూల్ చిన్నారులు శంభాజీ మహరాజ్ శౌర్య పరాక్రమం గురించి, విజయ్ హైస్కూల్ పాఠశాలకు చెందిన బాలబాలికలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాల్సిన ప్రాముఖ్యత గురించి చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. డిచ్ పల్లి మానవతా సదన్ విద్యార్థిని విద్యార్థులు ఒకే శృతిలో డప్పు వాయిస్తూ తమ కళా నైపుణ్యాన్ని చాటారు. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్, సీ.పీ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో...**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పద్మశాలీలకు అండగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

○ చేనేత సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరు

○ ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి పాలాభిషేకం



సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : పద్మశాలీలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అండగా ఉన్నారని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీనివాస చేనేత సహకార సంఘం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటానికి గాంధీనగర్ పద్మశాలీలు కుల బాంధవులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా పాలకులు పద్మశాలి కులస్తుల ఓట్లు వేయించుకోవడమే తప్ప కులస్తులకు సంక్షేమానికి చేసిందేమీ లేదని అన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నను అడగగానే సంఘం కాంపౌండ్ వాల్ కు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. చేనేత సంఘం పాత బకాయిలు పూర్తిగా మాఫీ చేయించి, సంఘాన్ని తెరిపించి గాంధీ నగర్ లోని పద్మశాలు, కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పద్మశాలి కులస్తులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్జన్నకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దాసరి శంకరయ్య, చిలగాని లక్ష్మణ్, సామల రాజేంద్రప్రసాద్, గాదాసు రవి, ఆడెపు శ్రీనివాస్, దూడం శంకరయ్య, గోలి శ్రీనివాస్, కామని మొండయ్య, బొద్దుల చక్రపాణి, తుమ్మ రాజేశం, ఎనగంటి రమేష్, బొల్లి చంద్రమౌళి, కామని అజయ్, కామని విజయ్, శ్రీకాంత్ , కోమకుల రమేష్ , కురుమ ధీరజ్, దాసరి శాంతమ్మ, బండి శారద, భారతి, పద్మ, గాంధీనగర్ పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై వేణుగోపాల్ కు ప్రశంస పత్రం అందజేసిన కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : ఆపరేషన్ స్మైల్ లో భాగంగా అత్యంత ప్రతిభ కనబరిచి న ఎస్ఐ వేణుగోపాల్ కు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మరింత బాధ్యతతో విధి నిర్వహణలో తగిన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, విది నిర్వహణలో మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. బాధ్యతతో వివిధ నిర్వహణలో ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్తానని వేణుగోపాల్ తెలిపారు. వేణుగోపాల్ కు ప్రశంసా పత్రం రావడంతో పలువురు అభినందనలు తెలిపారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానం



సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక మినీ కలెక్టరేట్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బషీరుద్దీన్ , మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు, సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీ ఓ సమ్మిరెడ్డి తదితరులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మేమెంటో, విద్యార్థిని విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు.

## కానిస్టేబుల్ రేణుకకు ఘన సన్మానం

సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ట సేవలు అందిస్తున్న కానిస్టేబుల్ రేణుకను సోమవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ ఘనంగా సన్మానించి ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో బాధ్యతతో పనిచేస్తున్న రేణుక సేవలు ఆదర్శమన్నారు.





## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని తెలిపారు. ప్రతి భారత పౌరుడికి సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిన రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు కలిగి ఉండటం ద్వారా మాత్రమే సమాజంలో మంచి పౌరులుగా నిలుస్తారని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ అమలుతో దేశం ఒక బలమైన ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, దేశ సేవపై ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా,గర్వంగా జరుపుకున్నారు.

### బిజెపి ఆధ్వర్యములో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ కూకట్ల నాగరాజు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, సుల్తానాబాద్ మున్సిపాలిటి లోని పూసాల రోడ్ (ఛత్రపతి శివాజీ చౌరస్తా) 77వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, జిల్లా మన్కి బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,వాణిజ్య సెల్ కన్వీనర్ ఎల్లంకి రాజన్న, సామాజిక నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు పల్లె తిరుపతి, భాగ్యలక్ష్మీ మాటూరి లత, భూసారపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, నూనె మహేష్ పటేల్, చిట్టవేని సదయ్య, వల్స సాయికిరణ్, మేకల కిరణ్,శ్రీగిరి సుధాకర్, రాజేందర్ రెడ్డి, ఆగండ్ల శంకర్, పోచంపల్లి ఈశ్వర్, నల్ల గణేష్, ప్లాస్టిక్ ప్రసాద్, ఎల్ల మల్లేశం, కోయ్యడ వెంకటేష్,రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.



### మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 26, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుజాత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో చిరంజీవి, మాజీ జడ్పిటిసి కార్యాలయంలో జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎనగందుల నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మండల గౌడ సంఘం ఎదుట ఆ సంఘం మండల అధ్యక్షుడు గంట కార్తిక్‌గౌడ్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి లతీఫ్, ఎల్లారెడ్డిపేట రేషన్ దుకాణం ఎదుట డిలర్ బాబా, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు జాతీయ జెండాలను ఎగురవేశారు. విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రుల, గురువుల ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు.

### ఉత్తమ ఎంఈవో అవార్డును అందుకున్న గరుగుల కృష్ణహరి



ఎల్లారెడ్డిపేట, జనవరి 26, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు సోమవారం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి గరుగుల కృష్ణహరి అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్‌వాల్ చేతులమీదుగా ఎంఈవో కృష్ణహరి సేవా పత్రం అందుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గరుగుల కృష్ణహరి మండల ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఎంఈవో కృష్ణహరిని అభినందించారు.

# సంస్థ పురోభివృద్ధికై కృషి చేయాలి

## ◆ ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య










**యైటింక్లయిన్ కాలనీ జనవరి 26 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైజాతీయ పతకాన్ని ఎగరవేశారు. అనంతరం సింగరేణి భద్రతా విభాగం మరియు వివిధ పాఠశాలల వారు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించిన పిదప మార్చ్ ఫాస్ట్‌ను తిలకించారు. ఆనంతరం మాట్లాడుతు ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట భిన్న సంస్కృతులు, అనేక మతాలు, కులాలు కలిగిన భారతదేశంలో అందరికి సమన్యాయం కలిగే విధంగా డా. బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో 1950 జనవరి 26 న రూపుదిద్దుకున్న భారతరాజ్యాంగం అమలులోకి వచ్చింది. మన సింగరేణి సంస్థ రాష్ట్ర, దేశ ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉంటు సంస్థ ఛైర్మెన్ అండ్ మేనెజింగ్ డైరెక్టర్ మార్గనిర్ధేశంలో, డైరెక్టర్‌ల పర్యవేక్షణలో ఆర్జీ-2 ఏరియా నిర్ధేశించిన లక్ష్యానికి చేరువలో ఉంది దీనికి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగుల సమిష్టి కృషి ఎంతో ఉందన్నారు. ఈ ఒరవడి ఇలాగే కొనసాగించి సంస్థ తద్వారా రాష్ట్ర, దేశ ప్రగతి పురోభివృద్ధికి బాటలు వేయాలన్నారు. సంస్థ ఉత్పత్తి మాత్రమే కాక నిరుద్యోగ యువతకు ఉచిత డ్రైవింగ్, మహిళలకు కుట్టుశిక్షణ, కంప్యూటర్, మగ్గం, జూట్ బ్యాగుల తయారీలాంటి ఉచిత శిక్షణలిచ్చి తమకాళ్ళ మీద తాము నిలబడేలా ప్రోత్సహిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉచిత మొక్కలిస్తు తోడ్పడుతుందన్నారు. సామాజిక బాధ్యత, సంక్షేమానికి పెద్ద పీట వేస్తు ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం సింగరేణి స్పూర్తిగా నిలుస్తుందన్నారు. అనంతరం ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలలో గుర్తింపు సంఘం ఏఐటియూసి ఆర్జీ-2 బ్రాంచి సెక్రటరీ జిగురు రవిందర్, సేవా సమితి అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ఎస్ఒటుజీఎం మాలోత్ రాముడు, లీలవతి రాముడు, ఏజీఎం పీ.అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏజిఎం సుజన్‌మెహ్రా, డిజిఎం (ఫై) వెంకట్ రామచంద్ర, డీజిఎం సివిల్ బాలరాజ్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ జే. సునీత, డీజీఎం(ఇఅండ్ఎం) వెంకటరాంరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్, ఎస్ఎస్ఓ షరీఫ్ అహ్మద్, డీవైపీఎం వేణుగోపాల్, సీనియర్ పీఓ సాయికృష్ణ, సంక్షేమాధికారులు అజీజ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

## ◆ రెపరెపలాడినజాతీయ జెండాలు, గౌరవ వందనం చేసిన వివిధ శాఖల అధికారులు









**సుల్తానాబాద్,జనవరి 26(జనంసాక్షి) :** భారత 77వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో జాతీయ పతాకం మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, గ్రామాలలో,ఉదయం.పోలీస్ స్టేషన్ లో సీఐ సుబ్బారెడ్డి, జెండా ఆవిష్కరించగా ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విధి నిర్వహణలో చురుకుగా వ్యవహరిస్తున్న పోలీస్ రైటర్ రేణుక ను సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్యాలయం తోపాటు కార్యాలయం ముందు ప్రధాన కూడలిలో కమిషనర్ తిప్పరాజు రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించగా, మినీ కలెక్టరేట్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బషీరుద్దీన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.,మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ ఆరే పల్లి రాజయ్య, ట్రాన్స్కో కార్యాలయంలో ఏడి గంగయ్య, సింగిల్ విండో కార్యాలయాలలో, సుల్తానాబాద్ సహకార సంఘంలో కార్యాలయ, సీనియర్ ఉద్యోగి ఆరేపల్లి రాజు జెండా ఆవిష్కరించారు., చిన్న కలువల, గర్రెపల్లి, సుద్దాల, కనుకల, సహకార సంఘాలలో, చిన్నకల్వల వల్ల కొండ రమేష్, సుద్దాల సతీష్, కనుకుల,బొంగోని దేవేందర్, గర్రెపల్లిలో నభియొద్దీన్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, సివిల్ ఆస్పత్రిలో సూపర్డెంట్ రమాదేవి, గర్రెపల్లి పిహెచ్సి లో డాక్టర్ ఉదయ్ కుమార్, నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ,పాటు మండలంలోని అన్ని హెల్త్ సెంటర్లలో ఆయా సెంటర్లో ఇన్చార్జిలు జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రవేట్ విద్యాసంస్థలలో ప్రధానోపాధ్యాయులతో పాటు ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకింగ్ రంగాలలో మేనేజర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వివిధ కూడలిలలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బస్టాండ్ తో పాటు ఆటో యూనియన్, లారీ అసోసియేషన్, వివిధ కార్మిక సంఘాలు, రైస్ మిల్ అసోసియేషన్ లో అధ్యక్షులు పురుషోత్తం రావు, జెండాలు ఎగురవేశారు, వివిధ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలతో భాజభజేంద్రిలతో మండలం,పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు. మున్సిఫ్ కోర్టు లో జడ్జ్ దుర్గం గణేష్, జెండా ఎగురవేయగా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు ముఖ్య కూడళ్లు తదితర ప్రదేశాలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.



# పారిశ్రామిక ప్రాంతంలో రేపరేపలాడిన మువ్వన్నెల జెండా



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 26 (జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా జరిగాయి. యూనియన్ కార్యాలయాలు, వర్తక వాణిజ్య సంస్థలు, సింగరేణి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వివిధ పార్టీలు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వారి వారి కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి, స్వీట్ల పంపిణీ చేశారు. ఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎన్. ప్రసాద్ రావు, వివిధ గనులు, యూనియాన్ కార్యాలయాలపై టీబీజీకెఎస్, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ముస్త్యాల, సుందిల్ల, న్యూమారేడుపాక, పోతన కాలని, ఆటో యూనియన్, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆనంతరం పలువురు మాట్లాడుతూ నాడు ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవమని కొనియాడారు. వారి త్యాగాల ఫలితాలను మనం నేడు అనుభవిస్తున్నామన్నారు. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పోలీస్ సిబ్బంది, వివిధ యూనియన్ నాయకులు అయిలీ శ్రీనివాస్, దావు రమేష్, జిగురు రవీందర్, ఎల్. ప్రకాష్, రాజారత్నం, బి. అన్నారావు, బీ. శ్యాంసన్, బీ.శంకర్ నాయక్, కొత్త సత్యనారాయణరెడ్డి, కొంగర రవీందర్, ఎస్. వెంకన్న, బి. అశోక్, మాజీ కార్పోరేటర్స్ సాగంటి శంకర్, బి. శంకర్‌నాయక్, మందల కిషన్ రెడ్డి, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, పోగుల వీరారెడ్డి, జక్కుల దామోదర్‌రావు, దేవనపల్లి చక్రపాణి, జీ. రాజేశ్, సాంబారి రాజేశ్, కుర్మ శ్రీనివాస్, మేడి సదానందం, పులి రాకేష్,దాసరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రకాశం స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి:**
కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్ అండ్ పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్డ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, ఐఏఎస్ గారు పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పిఅండ్ పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్డ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు మరియు పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము మరియు మార్గదర్శి కూడా.

రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకుపోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పుదు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం మరియు దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు.

రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి.

1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి దీనిని రక్షించుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాటు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబంధం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు.మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మ గలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి.

బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం.బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భముగా ఎం.విజయ భాస్కర్ రెడ్డి,జనరల్ మేనేజర్, బెల్లంపల్లి ఏరియా ను ఉత్తమ సింగరేణియన్ గా, ఉత్తమ అధికారులుగా జి ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ప్రాజెక్ట్ మేనేజర్, జేవిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, ఏ.గంగాధర శివ ప్రసాద్, అడిషనల్ మేనేజర్, జేకేఓసి, ఇల్లందు ఏరియా, జే.వీరభద్రుడు, డిజిఎం(ఈఅండ్ఎం), పికేఓసి, మణుగూరు ఏరియా, డి.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జి-1 ఏరియా, మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, ఓసిపి-ఎఎఎ, ఆర్జి-ఎఎ ఏరియా, ఏ.ఉదయ భాస్కర్, డిజిఎం(ఈఅండ్ఎం) జిడికే-ఓసి ఎ , ఆర్జి-ఎఎఎ ఏరియా, పి.వేణు,డిప్యూటీ మేనేజర్,(ఎఫ్ఎంఎంసి) , ఏఎల్పి ఏరియా, ఆర్.శ్రీనాథ్, అడిషనల్ మేనేజర్, కేటికే-8 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.కోటయ్య, ఎస్ఈ(ఈ అండ్ ఎం), గోలేటి సిహెచ్పి, బెల్లంపల్లి ఏరియా, ఎం.వెంకటేష్, డిప్యూటీ మేనేజర్, కాశీపేట్-1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఐ.శ్రీనివాస్, కాలరీ మేనేజర్, ఎస్ఆర్పి ఓసిపి ఇంక్లయిన్, శ్రీరాంపుర్ ఏరియా, ఎం.మదన్ మోహన్, జిఎం(ఈ అండ్ ఎం) పిసిఎస్, ఎస్టిపిపి, టి.ఆనంద్ సుధాకర్, మెడికల్ సూపరింటెండెంట్, మెయిన్ ఆసుపత్రి, కార్పొరేట్, మరియు ఎన్సిడబల్యూఏ ఉద్యోగులలో ఉత్తమ సింగరేణియన్ లయిన కే.కమల్ కుమార్, సపోర్ట్ మ్యాన్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, శ్రీ ఎం.సాంబయ్య, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే- ఓసి-1, ఆర్జి-ఎఎఎ ఏరియా, బి.ఓదెలు, ఎస్డిఎల్/ ఎల్హెచ్డి ఆపరేటర్, అడ్రియాల ప్రాజెక్ట్, శ్రీ పి.మల్లా రెడ్డి, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే. ఓసిపి-ఎఎఎ,ఆర్జి-ఎఎ ఏరియా, సిహెచ్.రాఘవ రెడ్డి, ఫిట్టర్(ఓసిపి) జిడికే-సిఎం(2, 2ఏ అండ్ 5), ఆర్జి-ఎ ఏరియా, జి.రమేష్, హెడ్ఓవర్ మ్యాన్, ఖైరిగూడ- ఓసిపి, బెల్లంపల్లి ఏరియా, బి.సత్యనారాయణ, హెడ్ఓవర్ మ్యాన్,కేకేఓసిపి, మందమర్రి ఏరియా, కే.సమ్మి రెడ్డి, ఎస్డిఎల్ ఆపరేటర్, ఆర్కేఎన్టి, శ్రీరాంపుర్ ఏరియా, కే.బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసి, మణుగూరు ఏరియా, జి.బసవ సింగ్, జనరల్ ఆసిస్టంట్, కోయగూడెం ఓసిపి, ఇల్లందు ఏరియా, బి.సురేష్ బాబు, ఎలెక్ట్రీషియన్(ఓసిపి) వికేసిఎం, కొత్తగూడెం ఏరియా, కే.వెంకటేశ్వర్లు, ఈ.పి.ఆపరేటర్, జేసిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, కే.శశిధర్, సీనియర్ ఆసిస్టంట్, ఎస్టిపిపి, ఎం.సత్యనారాయణ, ఫోర్మెన్, నైని లను సన్మానించారు.డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఓ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం వారికి డాక్టర్ బి.ఎన్.కేశవ రావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.ా లో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు, స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమంలో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన మణుగూరు ఏరియా , ఉత్తమ మొదటి ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు.


అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, విశిష్ఠ అతిథులుగా డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ ( పిఅఎం) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్డపిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా వితరణ



**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన. కొలిపాక రమేష్ రెడ్డి గత 15 సంవత్సరాల క్రితం. ప్రమాదశాత్తు అకాల మరణం చెందాడు. అప్పటినుండి అయన జ్ఞపకార్థం కుటుంబ సభ్యులు ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని పెద్దంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం.రూ 8.000 విలువ గల బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్. ఉపసర్పంచ్ కరివేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి.మాజీ ఎంపిటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి. వార్డు సభ్యులు బోయపోతు కుమార్. పైడిపెల్లి విజయ్ గౌడ్. ప్రేమ వాని. కోమలత. పుట్ట శ్రీనివాస్. బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, జనవరి 26 ( జనంసాక్షి ):**
చొప్పదండి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేయగా, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నవీన్ కుమార్ ,మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## మెడికవర్ హాస్పిటల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కరీంనగర్, జనవరి 26 (జనంసాక్షి) :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఒకప్పుడు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రాజధానికి వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అన్ని చికిత్సలు కరీంనగర్‌లోనే జరుగుతుండడం ఇక్కడి ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. మెడికల్‌హబ్‌గా మారిన కరీంనగర్‌లో మెడికవర్ ఆసుపత్రి తనవంతు సేవలను నిర్విరామంగా అందిస్తుందన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోట విద్యాసంస్థల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ విలువలే విద్యార్థుల విజయానికి పునాది**
**కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి**



**కరీంనగర్, జనవరి 26 (జనంసాక్షి) :** కరీంనగర్లోని కోట పబ్లిక్ స్కూల్, కోట ఇనిస్టిట్యూట్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు జాతీయ గీతం ఆలపించగా, ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.

**విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపొందించాలి**

ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తుపై బాధ్యతను గుర్తు చేసే రోజు అని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందితేనే దేశం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

**విద్యతోనే సమాజ మార్పు**

విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ రూపురేఖలను మార్చే శక్తిగా మారాలని డాక్టర్ డి.అంజిరెడ్డి చెప్పారు. కోట విద్యాసంస్థలు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, దేశ సేవ పట్ల నిబద్ధతను పెంపొందించేలా విద్యను అందిస్తున్నాయని తెలిపారు. రాబోయే తరాలు భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న వేడుకలు**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు ప్రేక్షకులను అలరించాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో కోట విద్యాసంస్థల ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది.

### కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్..**



**కరీంనగర్, జనవరి 26 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్, వివిధ డివిజన్లలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ...26 జనవరి మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజనీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును, గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, ఇది ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పిస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక దినాన, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను రాజ్యాంగాన్ని రూపొందించిన డా. బి.ఆర్. అంబేద్కర్ ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ మహనీయుల త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామ్య దేశంలో నివసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు.

## ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకే సిగ్నల్ వ్యవస్థ

సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం అభివృద్ధి చెందుతున్న పట్టణాలు పెద్దపల్లి, సుల్తానాబాద్ లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డులో త్వరలోనే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సిగ్నల్ వ్యవస్థను ప్రారంభిస్తామని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపన 50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఐలాండ్ వద్ద సైతం ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రహదారులు విశాలంగా విస్తరించి రాకపోకలు అనేకంగా సాగుతున్నాయని తద్వారా విపరీతమైన రద్దీ పెరుగుతోందని దానికి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని తెలిపారు.డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విశాలమైన రహదారుల నిర్మాణాలను చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని పెద్దపల్లి నియోజకవర్గంలో సమ్మక్క సారలమ్మ జాతరల వద్ద కోట్లాది రూపాయలతో రహదారులు నిర్మాణం చేపట్టి సమ్మక్క కు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా కృషి చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సిఐలు సుబ్బారెడ్డి, అనిల్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ సింగిల్ విండో చైర్మన్,శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్,సాయిరి మహేందర్, ప్రముఖ రైస్ మిల్లువ్యాపారవేత్తలు నగునూరి అశోక్ కుమార్, మాదూరి ప్రసాద్, చకిలం మారుతి, వేగోళం అబ్బయ్య గౌడ్, ముస్త్యా ల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, సర్కిల్ పరిధిలోని ట్రాఫిక్, సివిల్ ఎస్ఐ లు చంద్ర కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## ఐక్యమత్య ఫౌండేషన్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ షూ అందించారు

**ముస్తాబాద్ జనవరి 26( జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల వెంకట్రావు పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ సురభి దశరథ రావు వెంకట్రావు పల్లె ప్రథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, షూ,అడుగంగనే 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఐక్యమత్య ఫౌండేషన్ నిర్వాహకులు విశ్వనాథ్ రెడ్డి, సంతోష్ రావు, శివారెడ్డి , అరుణ్, అందించారు. వారికి మా గ్రామ తరపున పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడకంటి వినోద్ ప్రధానోపాధ్యాయులు మంజుల ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి రాజు వార్డు సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్ సిరిసిల్ల పరేడ్ గ్రౌండ్లో ఉద్యోగుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు గోపన్నగారి గణేష్, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ జి. అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్‌లను బెస్ట్ ఎంప్లాయీ అవార్డులతో సత్కరించారు. అవార్డులు అందుకున్న అనంతరం ఆలయానికి వచ్చిన ఉద్యోగులను ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో ఎల్. రమాదేవి శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలను అభినందించారు. ఈ అవార్డులు ఆలయ ఉద్యోగుల్లో మరింత సేవాభావం, బాధ్యతాయుతమైన పనితనాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలు సమానత్వం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాలి:మాజీ ఎమ్మెల్యే షిండే



**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..

- క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం..
- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..
- గెలుపొందిన అలుగునూర్ టీంకు 30వేల నగదుతోపాటు ట్రోఫీ అందజేత..



**చిగురుమామిడి జనవరి26 (జనంసాక్షి):** క్రీడా పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా భవిష్యత్తులో మరింత కృషి చేయాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గత 25రోజులుగా నిర్వహిస్తున్న ఓగులాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసేందుకు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,స్పాన్సర్ గడ్డం స్వామి రెడ్డి మౌనికలు హాజరై మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ లు ఎంతో ఉపయోగపడతాయని ఇంత పెద్ద టోర్నమెంట్ ఏర్పాటు చేసేందుకు సహకరించిన గడ్డం స్వామి రెడ్డి మౌనికలను అతిథులు అభినందించారు.చదువుతోపాటు క్రీడలను రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. చివరి ఫైనల్ మ్యాచ్ లో అలుగునూరు వర్సెస్ ఇందుర్తి టీములు హోరాహోరీగా తల పడగా అలుగునూర్ టీం మొదటి బహుమతిగా ఘనవిజయం సాధించిందని నిర్వాకులు తెలిపారు. అలుగునూర్ టీం కు మొదటి బహుమతిగా 30వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీ,ద్వితీయ బహుమతి ఇందుర్తి టీంకు 15వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు టోర్నమెంట్ నిర్వహించిన గడ్డం స్వామి రెడ్డికీ అతిథులు,క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పరుశు రాములు,కుదుపుద్దిన్,ఉప సర్పంచ్ శంకరి స్వరూప,వార్డు సభ్యులు ఎంద్రా నారాయణ,జెల్ల అజయ్,ఓగులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్,లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి,కోహెడ సాయికృష్ణ హాస్పిటల్ ప్రతినిధి కనగండ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం,సుంకర శ్రీనివాస్, గంగిపెల్లి సురేష్,తిరుపతి రెడ్డి, ఒదయ్య, నిర్వాకులు ఇల్లందుల రాధా కిషన్,జెల్ల హరీష్, బద్దం ప్రవీణ్ రెడ్డి,కవ్వంపల్లి రమణ, నవీన్, తాటిపల్లి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మేడిపల్లి (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం , పోరుమల్ల గ్రామంలో 1998- 99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్య బుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానం చేసి గురుభక్తిని చాటారు. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రబృందం అందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అలాగే విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమవంతుగా అభివృద్ధికి పాటుపడాలని ప్రతి ఒక్కరూ మన పాఠశాల మన దేవాలయంగా మన గురువులు దేవుళ్ళుగా భావించాలని పూర్వ విద్యార్థిని ,విద్యార్థులు ,గురువుల, ఈ కలయిక ఆనందోచ్చవాళతో జీవితాన్ని గడపాలని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ముల్క గంగారాం ,సర్పమాల్ల గంగాధర్, రామ్దాస్, నీల మోహన్, శ్రీధర్, గణేష్, వైద్య విమల, మహేశ్వరి ,చెరుకు మహేశ్వర శర్మ, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



## విద్యార్థులకు షూ పంపిణీ

**కోనరావుపేట(జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకుని కొలనూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాంమోహన్ రావు రూ.25వేల విలువగల షూస్‌ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాలకవర్గం పక్షాన రాంమోహన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**కోనరావుపేట (జనంసాక్షి):** వ్యవసాయ మార్కెట్ కమిటీ కోనరావుపేట, హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేసిన ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు సాసల మల్లారెడ్డి, ఇస్లావత్ వాల్యా నాయక్, ముత్యాల శ్రీనివాసరెడ్డి ,బాశెట్టి నాగరాజు,అజీమ్ పాషా,ఉప్పల రాజు,సర్పంచ్ సింగం శ్రీహరి,ఉప సర్పంచ్ లంబ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నగర పాలక సంస్థలు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర ప్రజలకు , సిబ్బందికి గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మున్సిపల్ సేవలు అందించడంలో నగర పాలక సంస్థ సిబ్బంది బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మెరుగైన సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంశా పత్రాలు అందజేశారు.

